www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 6, ఫిబ్రవరి 2026 పేజీలు:4



# ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం

• ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు • మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జండా ఎగరాలి • ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-ఫిబ్రవరి 5:

మహబూబాద్ జిల్లా తోరూర్ పట్టణంలోని పట్టణ గల్లీగల్లీలో జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం కొనసాగుతుంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రూర్ పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో, 01వ 03వ, 05వ, 07వ 16 వార్డుల్లో ప్రజలు డబ్బు చప్పులు, మహిళలు కోలాటలతో మారుమోగాయి. మున్సిపల్ ఎన్నికల ప్రచార మిగతా 2లో..





# ఆదరిస్తే.. అభివృద్ధి చేసి చూపిస్తా..

33వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎస్ఎల్ఎన్ మాధవి రమేష్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 5:

తనను 33వ వార్డు ప్రజలు మంచి మనసుతో ఆదరించి భారీ మెజారిటీతో గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ కౌన్సిల ర్ అభ్యర్థి ఎస్ఎల్ఎన్ మాధవి రమేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 33వ వార్డులో వారు ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివసించిన తమ వార్డులో కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. ప్రధానంగా మిగతా 2లో..

# గెలుపు బాటలో ధనలక్ష్మి



• కాంగ్రెస్ కైవసం కానున్న 21వ వార్డు
• ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి
• ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా దూసుకుపోతున్న ధనలక్ష్మి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్ జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి)-ఫిబ్రవరి 5:

రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ధనలక్ష్మి గెలుపు బాటలో పయనిస్తున్నారు. వనపర్తి మున్సిపాలిటీలోని దళితవాడ, గోకం గడ్డ, రంగం గడ్డ, నందిమల్ల గడ్డ, మేగ్యా తండాతో కలిపి ఉన్న ౨౧వ వార్డుకు వనపర్తి మున్సిపాలిటీలో మిగతా 2లో..



మిగతా 2లో..







# ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో గల్లీగల్లీ తిరుగుతూ ఓటర్లను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులపై ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను విన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. పట్టణ అభివృద్ధికి సంబంధించి ఇప్పటికే చేపట్టిన పనులతో పాటు, రానున్న రోజుల్లో అమలు చేయనున్న అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు.

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలు ప్రజల దైనందిన జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసే కీలక ఎన్నికలని అన్నారు. పట్టణంలో సమగ్ర అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు అవసరమని, ప్రతి ఓటు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, వార్డు స్థాయి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# గెలుపు బాటలో ధనలక్ష్మి

(మొదటి పేజీ తరువాయి)

తొలిసారిగా జనరల్ స్థానం కావడంతో ధనలక్ష్మి కౌన్సిలర్ బరిలో నిలబడ్డారు. దళిత వాడలోని అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో సమస్యలను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహిస్తూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. బిఆర్ఎస్ మద్దతుతో సిపిఎం అభ్యర్థి పుట్టా ఆంజనేయులు, బిజెపి అభ్యర్థి రాకాసి రఘురాంరెడ్డి ప్రధానంగా పోటీలో ఉన్నారు. వీరిలో ధనలక్ష్మికి అధికార కాంగ్రెస్ లో ప్రత్యేక గుర్తింపు ఉండడంతో ఆమె గెలుపుపై ఆశలు చిగురిస్తున్నాయి.

## ధనలక్ష్మిపై భారీగా అంచనాలు

21వ వార్డు దళిత ప్రాంతం, వెనుకబడిన వర్గాల్లో ఉన్న ఈ వార్డును రూపు రేఖలు మార్చేందుకు కౌన్సిలర్ అభ్యర్థి ధనలక్ష్మి ఇప్పటికే మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు. దశాబ్దాలుగా ఈ వార్డులో శివారు ప్రాంతాలుగా ఉన్న కాలనీవాసులకు ఆంజనేయస్వామి గుడి పూర్తిస్థాయి నిర్మాణం కలగా మారింది. ఆలయ నిర్మాణం ఆగమ శాస్త్ర ప్రకారం అభివృద్ధి చేసేందుకు ధనలక్ష్మి పూనుకున్నారు. ఈ మేరకు వేద పండితుల నుంచి ఆలయ అభివృద్ధికి ఎన్నికల అనంతరం తీసుకోవాల్సిన శాస్త్రబద్ధ అంశాలపై ఆరా తీశారు. శివారు ప్రాంతాల్లోని ప్రజలకు ఆలయ అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు సాగడంతో పాటుగా కాలనీలో నెలకొన్న అస్తవ్యస్త డ్రైనేజీ, మెరుగైన సీసీ రోడ్లు, వీధి దీపాల నిర్వహణ, తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆమె గెలుపును రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పాటుగా దశాబ్దాలుగా ఈ వార్డు కాంగ్రెస్ కంచుకోటగా ఉండడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ధనలక్ష్మి రాకతో కొత్త ఊపు సంతరించుకుంది.

# ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా!

(మొదటి పేజీ తరువాయి)

మురుగు కాలువలు, సీసీ రోడ్లు, విద్యుత్ స్తంభాలు, రేషన్ కార్డులు వంటి మౌలిక సౌకర్యాలపై మరింత దృష్టి సారించనున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి ల సహకారంతో వార్డు అభివృద్ధికి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కూరగాయల రవి, లీలావతి, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





# పాలిటెక్నిక్ కళాశాలల్లో 'సృజన టెక్ ఫెస్ట్'





## -విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రతి సంవత్సరం నిర్వహించే ' సృజన టెక్ ఫెస్ట్--2026' కార్యక్రమం ఫిబ్రవరి 5వ తేదీన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయిలో ఘనంగా జరిగింది. ఈ టెక్ ఫెస్ట్‌ను జిల్లాలోని కేడీఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ డా. ఎన్.వి.ఎస్. రాజీ, ప్రొఫెసర్ బి. తేజవర్ధన్, టెక్ ఫెస్ట్ కోఆర్డినేటర్ బి. శ్యామ్‌రాజ్ (మెకానికల్ హెచ్‌ఓడి), అలాగే కేడీఆర్ జీపిటి ప్రిన్సిపాల్ బి. జగన్ ఆధ్వర్యంలో నిర్వహణ జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలైన మహబూబ్‌నగర్, కొడాద, వడెపల్లి, కేడీఆర్ తదితర కళాశాలల విద్యార్థులు రూపొందించిన సాంకేతిక ప్రాజెక్టులను జ్యూరీ సభ్యులు సునిశితంగా పరిశీలించారు. ప్రాజెక్టుల రూపకల్పన, వినియోగ సామర్థ్యం, సమాజానికి ఉపయోగకరత అంశాలను ఆధారంగా తీసుకుని జ్యూరీ సభ్యులు గ్రేడింగ్ చేసి బహుమతులు ప్రకటించారు. రైతులకు అత్యంత ఉపయోగకరంగా రూపొందించిన ధాన్యాలు ఎండబెట్టే యంత్రం ప్రాజెక్టుకు గాను కేడీఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. ప్రథమ బహుమతి సాధించిన సందర్భంగా కేడీఆర్ జీపిటి డీఎంఈ 2023--26 బ్యాచ్ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, మెకానికల్ హెచ్‌ఓడి శ్యామ్‌రాజ్ , మెకానికల్ శాఖ అధ్యాపకులు, సీనియర్ లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ మరిన్ని వినూత్న, ప్రజాప్రయోజన ప్రాజెక్టులు రూపొందించి రాష్ట్ర స్థాయిలో కళాశాల పేరు ప్రతిష్టలను పెంచాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ ప్రాజెక్టు లోకల్ మరియు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించడంతో పాటు, రాష్ట్ర స్థాయి 'తెలంగాణ స్టేట్ లెవెల్ టెక్ ఫెస్ట్'కు ఎంపికై పాల్గొనే అనుమతి పొందింది.



# పితంబర్ నాయక్ ను గెలిపించండి

## -రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పితంబర్ నాయక్ ను ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక నాయకులు పిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, మాజీ డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందిమల్ల చంద్రమౌళి, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, యువ న్యాయవాది నిరంజన్ బాబా, సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్ మరికొందరితో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. మొదట మెట్పల్లి లోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చేసిన విధ్వంశాలను సరిచేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ఆరవ వార్డు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి గెలవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు జింకల కృష్ణయ్య చరణ్ రాజ్ చెన్నయ్య బాలరాజు తిరుపతయ్య నాగరాజు నాగన్న తదితరులు పాల్గొన్నారు.



# 11 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చింత రవి ఇంటింటి ప్రచారం

**నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 05:**
బిఆర్ఎస్ పార్టీ 11వ వార్డు అభ్యర్థి చింత రవి మాజీ కౌన్సిలర్ కిషోర్ రవీందర్ రెడ్డిలతో కలిసి ఇంటింట ముమ్మరంగా ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన పనులు చింత రవి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. వార్డులో జరిగిన ప్రతి పని సిసి రోడ్డు సిసి డ్రైవ్ వీధి దీపాలు మంచినీటి సరఫరా బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే జరిగిందని , ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని , కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల కాలంలో 11వ వార్డుకు చేసిన ఏ ఒక్క పని కూడా లేదని కాంగ్రెస్ నాయకులు ఏ మొహం పెట్టుకొని ఓటు అడగడానికి వస్తున్నారని వారు విమర్శించారు. వార్డు సమస్యను తీర్చే బాధ్యత మేము తీసుకుంటామన్నారు.
టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చింత రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో కిషోర్, నరేష్,రామకృష్ణ ,నరేష్, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడా నైపుణ్యంలో ప్రావీణ్యం కలిగి ఉండాలి

## -గ్రామస్థాయిలో ఉన్న క్రీడాకారులకు సీఎం కప్ ప్రత్యేక వేదిక.
## -ప్రతి ఓటమి వెనక గెలుపు తథ్యం.
## -తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి.

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
క్రీడాకారులు క్రీడా నైపుణ్యంలో ప్రావీణ్యం కలిగి ఉండాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి అన్నారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ రెండవ ఎడిషన్ లో భాగంగా గోపాల్ పేట మండలంలో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి క్రీడోత్సవాలను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ఆయనతోపాటు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రీడాకారులతో కలిసి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ... పూర్వం రోజుల్లో క్రీడలకు అంతగా ప్రాధాన్యత ఉండేది కాదని, గ్రామీణ ప్రాంతంలో ఆటలాడుదాం అనుకున్న మైదానాలు ఉండేవి కావని, రేవంత్ రెడ్డి సర్కార్ లో ప్రజా పాలన ప్రభుత్వం వచ్చాక సీఎం కప్పు మొదటి ఎడిషన్, రెండవ ఎడిషన్ ద్వారా లక్షల్లో విద్యార్థులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని ఘనపరుస్తున్నారన్నారు. జీవితంలో ఓడిపోతే



చెడిపోయినట్లు కాదని, ఓటమి అనేది గెలుపు కోసం నిరంతరం శ్రమించే యోధులుగా చరిత్రలో నిలుస్తారని అన్నారు. గ్రామస్థాయిలో ప్రతిభ ఘనపరిచిన క్రీడాకారులను వారి నైపుణ్యతను బట్టి అకాడమీలో చేర్పించి ప్రత్యేక శిక్షణ ఇప్పించి జాతీయస్థాయిలో రాణించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలను అందుబాటులో ఉంచే విధంగా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. యువత ఎలాంటి చెడు వ్యసనాలకు వెళ్ళొద్దని ప్రజా ప్రభుత్వం యువత కోసం మానసిక ఉల్లాసం, క్రీడా దృఢత్వం , క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యం వెలికి తీసేందుకు సీఎం కప్పు మొదటి ఎడిషన్, రెండవ ఎడిషన్ వంటి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. గత ప్రభుత్వా హాయంలో క్రీడారంగానికి 10 ఏళ్ల కాలంలో 350 కోట్లు కేటాయించి, క్రీడాలను, క్రీడాకారులను, విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ లో రెండేళ్ల కాలం వ్యవధిలో 850 కోట్లు కేటాయిస్తూ.. క్రీడాకారుల కోసం ఉన్న పాత జీవోలను మారుస్తూ... కొత్త పాలసీలను తెచ్చి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ కుమార్, డీఈవో అబ్దుల్ గని, సురేందర్ రెడ్డి, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వండి

## 8వ వార్డు స్వతంత్ర అభ్యర్థి లలిత గణేష్

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 05:**



కల్వకుర్తి పట్టణానికే ఆదర్శ వార్డుగా ఎనిమిదో వార్డును అభివృద్ధి చేస్తానని, నన్ను ఆశీర్వదించాలని 8వ వార్డు స్వతంత్ర అభ్యర్థి లలిత గణేష్ ఓటర్లను కోరారు. ఈనెల 11వ తేదీన జరగనున్న ఎన్నికల పోలింగ్లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని గురువారం 8వ వార్డులోని పలు కాలనీలలో కాలనీవాసులతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 8వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కోడెల లలిత మాట్లాడుతూ ప్రధాన పార్టీల నాయకులు ఎన్నికలప్పుడే ఓటర్లను డబ్బు ఆశలతో మభ్యపెట్టి అధికారంలోకి వస్తారని అందరికీ అవకాశం ఇచ్చారు ఈసారి నాకు అవకాశం కల్పించాలని వార్డులో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



## ఫైనాన్స్ కంపెనీలు మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఫిబ్రవరి 05**

ఫైనాన్స్ కంపెనీలు మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని డీసీఐసీ జిల్లా చైర్మన్ వింజమూరి సుధాకర్ అన్నారు. ఫైనాన్స్ కంపెనీ మోసంపై మహబూబాబాద్ కు చెందిన బాధితుడు నునావత్ లచ్చు నాయక్ గురువారం డివిజన్ కేంద్రంలో వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా చైర్మన్ వింజమూరి సుధాకర్ ను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మహబూబాబాద్ కు చెందిన నునావత్ లచ్చు నాయక్ ఢిల్లీకి చెందిన హీరో ఫైనాన్స్ కంపెనీలో లోన్ కోసం దరఖాస్తు చేసుకోగా రూ.2.81 లక్షల లోన్ కు అర్హత సాధించాడు. అర్హత సాధించిన మెంత్తం లబ్ధిదారుని ఖాతాలో జమ చేయాల్సి ఉండగా రూ.2.61 లక్షలు మాత్రమే ఖాతాలో జమ చేశారు. జమ చేయడానికి ముందు ప్రాసెసింగ్ ఫీజు కింద రూ.20 వేలు తీసుకున్నారు. అనంతరం రుణం పొందిన లచ్చు నాయక్ 4 ఈఎంఐ లకు గాను రూ. 42 వేలు ఫైనాన్స్ కంపెనీకి కట్టాడు. లోన్ పూర్తిచేసే క్రమంలో వన్ టైం సెటిల్మెంట్ ప్రకారం రూ.2.99 లక్షలు చెల్లించాడు. వన్ టైం సెటిల్మెంట్ చేసినప్పుడు గతంలో చెల్లించిన 4 ఈఎంఐ లు, ప్రాసెసింగ్ ఫీజు కింద రూ.91,172 లబ్ధిదారునికి తిరిగి ఇవ్వాల్సి ఉన్నా అవి ఇవ్వకుండా కంపెనీ మోసగించింది. వన్ టైం సెటిల్మెంట్ లో వడ్డీ భారం తగ్గాల్సి ఉన్న అదేమీ లేకుండా వడ్డీ భారం మోపి మోసగించారు. మోసపోయానని గ్రహించిన బాధితుడు వినియోగదారుల సమాచార కేంద్రాన్ని ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా డీసీఐసీ జిల్లా చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ... ఫైనాన్స్ కంపెనీలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి వినియోగదారులను మోసగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. మోసపోయిన వినియోగదారులకు కంపెనీ నుంచి నష్టపరిహారం అందే విధంగా చూస్తామన్నారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నామన్నారు.

## సెకండ్ షూటింగ్ బాల్ వరల్డ్ కప్ విజేత బొల్లు ప్రవీణ్ యాదవ్ కు ఘన స్వాగతం

**నేటి ఫోకస్ న్యూస్ (తొర్రూర్ టౌన్) ఫిబ్రవరి 5:**



సెకండ్ షూటింగ్ బాల్ వరల్డ్ కప్ ఛాంపియన్షిప్ పోటీలో విజయం సాధించి.. సొంతగడ్డకు వచ్చిన క్రీడాకారుడు తొర్రూర్ ముద్దుబిడ్డ శ్రీ బొల్లు పవన్ యాదవ్ కి తొర్రూర్ లో ఘన స్వాగతం పలికారు.బాణాసంచా పేల్చుతూ.. భారీ ర్యాలీ నిర్వహించారు.
ఈ విజయం యావత్ తెలంగాణకు గర్వకారణమని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# హామీల వర్షం... అమల్లో శూన్యం

**బీజేపీ--కాంగ్రెస్ పార్టీలకు ఓటుతో గుణపాఠం చెప్పాలి**

**పట్టణాల అభివృద్ధి టిఆర్ఎస్ తోనే సాధ్యం**

**ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 05:** ఎన్నికల ముందు ప్రజలకు అడ్డగోలుగా హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీ కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని రెండు మూడు వార్డులలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు నిర్వహించిన ఇంటింటి ప్రచారం లో పాల్గొని టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాధ్యమైన, అమలుకాని హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పాలన ప్రారంభమైన నాటి నుంచి రాష్ట్ర ప్రజలకు కష్టాలే మిగిలాయని విమర్శించారు. కేసీఆర్ ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలతో రైతును రాజుగా చేసి, తెలంగాణను అభివృద్ధి దిశగా నడిపించారని గుర్తు చేశారు. దేశానికి అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణ రైతాంగాన్ని బలోపేతం చేసిన ఘనత కేసీఆర్కే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ హయాంలో అమలులో ఉన్న సంక్షేమ పథకాలన్నింటినీ నిలిపివేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పథకాలన్నీ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినవేనని స్పష్టం చేశారు. కళ్యాణ్ లక్ష్మి పథకంలో రూ.1,16,000తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం కూడా రైతులు క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు నెలకు రూ.2,500, గ్యాస్ సిలిండర్పై రూ.500 సబ్సిడీ, వికలాంగులకు రూ.6,000, వృద్ధులకు రూ.4,000 ఇస్తామని చెప్పి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పట్టణాల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్లను గెలిపిస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసి పట్టణాభివృద్ధికి కృషి చేస్తారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జోరు కారు ప్రచారం జోరు

**11 వార్డు అభ్యర్థి కర్నే నాగరాజును గెలిపించాలంటు విస్తృత ప్రచారం**

**మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఫిబ్రవరి 5**

తొర్రూరు మున్సిపల్ పై ఎగిరేది గులాబీ జెండా అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం 11వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి కర్నే నాగరాజు ను గెలిపించాలంటూ గడపగడప విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ప్రజల నుండి విశేష స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రెండు సంవత్సరాలు మాయమాటలతో పబ్బం గడిపిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ, 6 గ్యారంటీలను అమలు చేయకుండా మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తూ ప్రజల్ని మరొకసారి మోసగించాలని ప్రయత్నిస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలే కాకుండా అడగని సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు అందజేసిన ఘనత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి దక్కుతుందన్నారు. అదేవిధంగా 14 సంవత్సరాలు అలుపెరుగని పోరాటాన్ని నిర్వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందని, ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ లాంటి బిఆర్ఎస్ పార్టీని ప్రజలు మరిచిపోయి కల్లబొల్లి మాటల కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రేపు రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని, ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో తొర్రూర్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ చేసింది ఏమీ లేదన్నారు. కావున తొర్రూర్ మున్సిపల్ అభివృద్ధి చెందాలంటే 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కర్నే నాగరాజును అధిక మెజార్టీతో గెలిపించి ప్రజలు పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్నే సోమయ్య పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మండల కార్యదర్శి నల్ల మాస ప్రమోద్ డివిజన్ అధ్యక్షులు రెడ్డ బోయిన మహేష్ , యూత్ అధ్యక్షులు చింతల రాజు కొలుపుల సోమయ్య ఉప్పలయ్య సందీప్ కిరణ్ కె సోమయ్య సుధాకర్ కృష్ణ సమ్మక్క ముఖ్య నాయకులు మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

